ముగిసిన ఈఎస్‌సీఐ శిక్షణ

సిటీబ్యూరో, డిసెంబరు 6(నమస్తే తెలంగాణ): ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఈఎస్‌సీఐ)లో ప్లెక్సిబుల్, అండ్ రిజిడ్ పేవ్‌మెంట్స్ డిజైన్ కన్‌స్ట్రక్షన్, క్వాలిటీ కంట్రోల్‌పై ఈనెల 2 నుంచి ఐదు రోజులపాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి మొత్తం 36 మంది ఇంజినీర్లు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈఎస్‌సీఐ డైరెక్టర్ డా.జి.రామేశ్వర్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంజినీర్లతో పలు అంశాలపై చర్చించారు. రోడ్డు నిర్మాణంలో కొత్త సాంకేతికతలను అమలు చేసే ప్రాముఖ్యత, సమాజానికి వాటి వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. తెలంగాణ, ఏపీ, అరుణాచల్‌ప్రదేశ్, బీహార్, అస్సాం, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, లడఖ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, యూపీ, ఉత్తరాఖండ్ సహా మొత్తం 22 రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు ఈ శిక్షణలో పాల్గొన్నారు.

అస్కీలో నిధుల గోల్‌మాల్

రిటైర్డు డైరెక్టర్ లక్ష్మి అరెస్ట్

సిటీబ్యూరో, డిసెంబర్ 6(నమస్తే తెలంగాణ): నకిలీ ఇన్‌వాయిస్‌లతో అస్కీలో నిధులు గోల్‌మాల్ చేసిన మాజీ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.లక్ష్మిని సీసీఎస్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. సీసీఎస్ డీసీపీ శ్వేత కథనం ప్రకారం.. రాజ్‌భవన్ రోడ్డులోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(అస్కీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ అండ్ సెంటర్ ఫర్ అగ్రికల్చర్ రూరల్ డెవెలప్‌మెంట్ రిటైర్డ్ డైరెక్టర్ బి.లక్ష్మి పనిచేసిన సమయంలో తెలిసిన వారి ద్వారా నకిలీ ఇన్‌వాయిసులు తీసుకొని నిధులు గోల్‌మాల్ చేసినట్లు అస్కీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.జగదీశ్ సీసీఎస్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో తనకు తెలిసిన వారి ద్వారా వివిధ వస్తువుల కొనుగోలుకు ఇన్‌వాయిసులు తెప్పించుకున్నట్లు బయటపడింది. ఆ ఇన్‌వాయిసుల ఆధారంగా వస్తువులు కొనుగోలు చేసినట్లు, ఆయా ఇన్‌వాయిసులు అందించిన వారి ఖాతాల్లోకి అస్కీ నుంచి నిధులు బదిలీ చేశారు. ఆ తరువాత వారు నిధులు డ్రా చేసి తిరిగి లక్ష్మికి అప్పగించినట్లు, దీనికి ఆమె పీఏ రవికుమార్ సహకరించినట్లు దర్యాప్తులో తేలిందని డీసీపీ వెల్లడించారు. 2021 నుంచి 2024 మధ్య నిధులు గోల్‌మాల్ జరిగినట్లు దర్యాప్తులో వెల్లడి కావడంతో మణికొండ, డాలర్ హిల్స్‌లో నివాసముంటున్న బి.లక్ష్మి అలియాస్ భాగ్యలక్ష్మిని అరెస్ట్ చేసినట్లు డీసీపీ తెలిపారు.

హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో భారీ పేలుడు

జీఎంఆర్ ఉద్యోగినికి తీవ్ర గాయాలు

ఘటనా స్థలిని పరిశీలించిన ఏసీపీ కాశిరెడ్డి

హయత్‌నగర్, డిసెంబర్ 6: హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఆవరణంలో రికార్డులు, ఇతర సామగ్రిని భద్రపరిచే గది వద్ద జరిగిన భారీ పేలుడులో జీఎంఆర్ ఉద్యోగినికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన ప్రకారం.. హయత్‌నగర్‌కు చెందిన సూర్యకళ(38) గత కొన్ని రోజులుగా హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో జీఎంఆర్ సంస్థ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగినిగా పనిచేస్తున్నది. స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఆదేశాల మేరకు పోలీస్‌స్టేషన్ ఆవరణంలోని రికార్డులు భద్రపరిచే రేకుల షెడ్డు వద్ద పేరుకుపోయిన ఎండిన ఆకులు, పాత ఖాళీ సీసాలు, టైర్లు, చెత్తను ఒకచోట వేసి తగులబెట్టింది. ఈ క్రమంలో చెత్తలోని సీసాలు భారీ శబ్దంతో పగిలిపోయి సూర్యకళ తల, ఎడమ కంటికి తగలడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన పోలీసులు క్షతగాత్రురాలిని చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. పేలుడు సంభవించిన ఘటనా స్థలాన్ని క్లూస్ టీం, బాంబు స్క్వాడ్ బృందం తనిఖీ చేసింది. విషయం తెలుసుకున్న వనస్థలిపురం ఏసీపీ పి.కాశిరెడ్డి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

పేలుడులో ధ్వంసమైన రేకుల షెడ్డు

పేలుడులో తీవ్రంగా గాయపడ్డ జీఎంఆర్ ఉద్యోగిని సూర్యకళ

పెండ్లికి తెచ్చిన బంగారం చోరీ

బంధువులను అరెస్టు చేసిన పోలీసులు.. సొత్తు స్వాధీనం

మెహిదీపట్నం, డిసెంబర్ 6: పెండ్లికి తెచ్చిన బంగారాన్ని దొంగిలించిన బంధువులను ఆసిఫ్‌నగర్ పోలీసులు 24 గంటల్లో పట్టుకుని దొంగిలించిన 20 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఏసీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసిఫ్‌నగర్ ఏసీపీ విజయ్ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, అదనపు ఇన్‌స్పెక్టర్ పి.రఘునాథ్ రావు, ఎస్‌ఐ హైమాతో కలిసి వివరాలు వెల్లడించారు. ఆసిఫ్‌నగర్ సైతాన్ గల్లీలో నివసించే బి.శివనందు(26) తన సోదరి పెండ్లికి సుమారు 20 తులాల బంగారు ఆభరణాలు కొనుగోలు చేశారు. పెండ్లికి బంధువులు ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందిన బి.వైష్ణవి(23), కృష్ణా జిల్లా కంచికచెర్లకు చెందిన విజయకుమారి(41) వచ్చారు. అయితే గురువారం తెల్లవారుజామున వీరు బంగారు ఆభరణాలు ఉన్న గదిలో నిద్రించారు. నిద్రలో నుంచి లేచి ఆభరణాలను చోరీ చేసి పారిపోయారు. ఈ విషయం గమనించిన శివనందు గురువారం సాయంత్రం ఆసిఫ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు వైష్ణవి, విజయ కుమారిలను శుక్రవారం మధ్యాహ్నం పట్టుకున్నారు. వీరి నుంచి దొంగిలించిన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసును 24 గంటల్లో ఛేదించిన ఆసిఫ్‌నగర్ పోలీసులను దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్, ఆసిఫ్‌నగర్ ఏసీపీ విజయ్ శ్రీనివాస్ అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న ఆసిఫ్‌నగర్ ఏసీపీ విజయ్ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, అదనపు ఇన్‌స్పెక్టర్ పి.రఘునాథరావు

గంజాయి విక్రయం..నలుగురి అరెస్ట్

31మంది వినియోగదారులపై కేసు

రూ.3 లక్షల విలువచేసే 2.1కిలోల గంజాయి, 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

సిటీబ్యూరో, డిసెంబర్ 6(నమస్తే తెలంగాణ): గంజాయి విక్రయిస్తున్న నలుగురిని అబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.3లక్షల విలువచేసే 2.1కిలోల గంజాయి, నాలుగు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. అంతే కాకుండా విక్రయాలతో సంబంధం ఉన్న మరో ఐదు గురు వ్యాపారులతోపాటు 31మంది వినియోగదారులపై కేసులు నమోదు చేశారు. ఎస్‌టీఎఫ్ ఈఎస్ అంజిరెడ్డి కథనం ప్రకారం... కార్వాన్ టోలీ మజీద్ ప్రాంతానికి చెందిన ఎండీ సలీంఖాన్, ఎండీ ఇంతియాన్ ఖాన్, వంశీకృష్ణ, సోను తమ నివాసంలోనే గంజాయి విక్రయిస్తారు. సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు శుక్రవారం వారి ఇంటిపై దాడులు చేసి నలుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.3లక్షల విలువ చేసే 2.1కిలోల గంజాయి, నాలుగు ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. కాగా, గంజాయి విక్రయాలతో సంబంధం ఉన్న మరో ఐదుగురితో పాటు 31మంది వినియోగదారులపై కూడా కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో ధూల్‌పేట సీఐ మధుబాబు, గోపాల్, ఎస్‌టీఎఫ్ ఎస్‌ఐ లలిత, భాస్కర్, హెడ్‌కానిస్టేబుల్, భాస్కర్‌రెడ్డి, అజీమ్, శ్రీధర్, కానిస్టేబుళ్లు ప్రకాశ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

25వేలకు స్కూటీ అంటూ ఓఎల్‌ఎక్స్‌లో ప్రకటన

రూ.25 వేలు కాజేసిన సైబర్స్

బంజారాహిల్స్, డిసెంబర్ 6: ఓఎల్‌ఎక్స్‌లో స్కూటీ అమ్ముతానంటూ నమ్మించి డబ్బులు కాజేసిన సైబర్ నేరగాళ్లపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నం.10లోని గౌరీశంకర్ కాలనీలో నివాసం ఉంటున్న వీవీ.మణికంఠ అనే వ్యక్తి టెలికామ్ సంస్థలో ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. ఇటీవల స్కూటీ కొనుగోలు చేసేందుకు ఓఎల్‌ఎక్స్‌లో చూస్తుండగా.. రూ.25వేలకే స్కూటీ అంటూ ప్రకటన కనిపించింది. దీంతో ఆ ప్రకటనలోని ఫోన్ నంబర్‌కు కాల్ చేయగా.. తన పేరు బోడ్కే అమోల్ అని, తాను ఆర్మీలో పనిచేసి రిటైర్డ్ అయ్యానని, ప్రస్తుతం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో పని చేస్తున్నానని పరిచయం చేసుకున్నాడు. డబ్బులు పంపిన వెంటనే స్కూటీని పంపిస్తానని చెప్పడంతో అతడి మాటలు నమ్మిన మణికంఠ రూ.25,657 పంపించాడు. వెంటనే కాల్ చేయగా.. ఆ వ్యక్తి ఫోన్ ఎత్తడం మానేశాడు. దీంతో తాను మోసపోయానని బాధితుడు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. బీఎన్ఎస్ 318(4), 319(2)తోపాటు ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పోక్సో కేసులో నిందితుడి రిమాండ్

పరమేశ్(ఫైల్)

జవహర్‌నగర్, డిసెంబర్6: ఇంటి బయట ఆడుకుంటున్న ఓ బాలికకు కూల్‌డ్రింక్ ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడిన ఓ నిందితుడిని జవహర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం... అరుంధతినగర్‌లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఓ కుటుంబం వలస వచ్చి జీవనం సాగిస్తున్నది. ఇంటి పక్కనే ఉండే అదే రాష్ట్రానికి చెందిన పర్వేశ్ యాదవ్ అలియాస్ పరమేశ్(31)కూలీ పనులు చేసుకుంటూ నివసిస్తున్నాడు. ఈనెల 1న తల్లిదండ్రులు పనికి వెళ్లగా... బాలిక ఇంటివద్దనే ఆడుకుంటుండగా గమనించిన పరమేశ్ యాదవ్ ఆ బాలికకు మాయమాటలు చెప్పి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. దీంతో ఆ బాలిక ఏడ్చుకుంటూ తల్లిదండ్రులకు తెలిపింది. బాధితులు జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. నిందితుడు స్వగ్రామమైన ధూమన్‌గంజ్, అలహాబాద్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి పారిపోగా.. అతడిని శుక్రవారం పట్టుకుని జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నిందితుడు నేరాన్ని అంగీకరించడంతో రిమాండ్‌కు తరలించారు.

భవనం పైనుంచి పడి కూలీ మృతి

మాదాపూర్, డిసెంబర్ 6: ప్రమాదవశాత్తు భవనం పైనుంచి జారిపడి ఓ కూలీ మృతి చెందిన సంఘటన శుక్రవారం మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపిన ప్రకారం.. సిద్దిక్‌నగర్ రోడ్డు నంబర్-11 వద్ద ప్లాట్ నంబర్ 1066, 1067 బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ గత కొద్ది రోజులుగా జరుగుతున్నది. ఈనెల 6వ తేదీన కూలీ పనికి వచ్చిన దుర్జాన్ మకాన్(32)బిల్డింగ్‌లోని మూడవ అంతస్తులో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు గొడ పైనుంచి కిందపడింది. దీంతో అతడి తలకు తీవ్రగాయం కాగా, చికిత్స నిమిత్తం సమీప దవాఖానకు తరలించారు. పరీక్షించిన డాక్టర్ మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో అతడి భార్య అస్మిత సృజన్ సన్వాని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

మద్యానికి బానిసై.. వ్యక్తి ఆత్మహత్య

జవహర్‌నగర్, డిసెంబర్ 6: మద్యానికి బానిసైన ఓ వ్యక్తి మన స్థాపంతో పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి గిరిప్రసాద్‌నగర్‌లో చోటుచేసుకున్నది. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ గిరిప్రసాద్‌నగర్‌కాలనీలో ఆవురాద్ రాజు, భార్య లక్ష్మి, తల్లి శశికళ, ఇద్దరు పిల్లలతో కలిసి నివసిస్తున్నాడు. కంప్రెషన్ సెక్టార్‌లో పనిచేస్తూ ఆవురాద్ రాజు(30) జీవనం సాగిస్తున్నాడు. పని కోసం పిల్లల్ని గిరిప్రసాద్‌నగర్‌లోనే తల్లి శశికళ వద్ద వదిలి భార్యభర్తలిద్దరూ తరచూ వలస వెళ్తుండేవారు. ఇటీవల కామారెడ్డి జిల్లా నుంచి వచ్చి గిరిప్రసాద్‌నగర్‌లో ఉంటున్నాడు. మద్యానికి బానిసైన రాజు ఈనెల 5వ తేదీన పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బైక్‌ల చోరీ నిందితుల రిమాండ్

వివరాలు వెల్లడించిన ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి

అడ్డగుట్ట, డిసెంబర్ 6: పార్కు చేసిన ద్విచక్ర వాహనాలను వరుసగా చోరీ చేస్తున్న వారిని చిలకలగూడ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి సుమారు రూ.8 లక్షల విలువచేసే 7 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. చిలకలగూడ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి వివరాలు వెల్లడించారు. ఫలక్‌నుమా ప్రాంతానికి చెందిన వంశీ తేజ(21) మెకానిక్‌గా పనిచేస్తుండేవాడు. వంశీ కుటుంబీకులు గతంలో భోలక్‌పూర్‌లో ఉండేవారు. అయితే జల్సాలకు అలవాటు పడిన వంశీ సులువుగా డబ్బు సంపాదించేందుకు బైక్ దొంగతనాలను ఎంచుకున్నాడు. వంశీపై గతంలో గంజాయి సేవించినందుకు యాదగిరిగుట్టలో, సెల్‌ఫోన్ దొంగిలించినందుకు సుల్తాన్‌బజారు పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదై జైలుకు వెళ్లొచ్చాడు. అయితే జైలు నుంచి వచ్చిన అనంతరం ఇద్దరు మైనర్లతో కలిసి బైక్ దొంగతనాలకు పాల్పడటం మొదలుపెట్టాడు. దీనిలో భాగంగా గాంధీ ఆసుపత్రి పద్ద రెండు, బోడుప్పల్‌లో 3, ఉప్పల్‌లో రెండు ద్విచక్ర వాహనాలను చోరీ చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చిలకలగూడ పోలీసులు వంశీతోపాటు ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకొని విచారించగా.. నేరాన్ని అంగీకరించారు. వారి వద్ద నుంచి 7 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా పార్కు చేసిన ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన అడ్డాకుల విజయ్‌కుమార్(44), ఆలకుంట అక్షయ్(19) గాంధీ ఆసుపత్రిలో పార్కు చేసిన రెండు బైక్‌లను చోరీ చేసి తుకారాంగేట్ ప్రాంతానికి చెందిన అబ్దుల్ సత్తార్‌కు విక్రయించారు. పోలీసులు వీరిని కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి వారి వద్ద నుంచి రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో చిలకలగూడ ఏసీపీ జైపాల్ రెడ్డి, సీఐ అనుదీప్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

అశ్లీల వీడియోలు చూపిస్తూ వేధింపులు

భర్తపై భార్య ఫిర్యాదు..కేసు నమోదు

బంజారాహిల్స్, డిసెంబర్ 6: భార్యను అసహజ శృంగారానికి ఒత్తిడి చేయడమే కాకుండా అశ్లీల వీడియోలు చూపిస్తూ వేధింపులకు గురి చేస్తున్న భర్తతోపాటు వరకట్న వేధింపులకు పాల్పడిన అత్తింటి వారిపై ఫిలింనగర్ పోలీసులు గృహహింస చట్టం కింద కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. అత్తాపూర్‌కు చెందిన యువతి(19)కి ఏడాది కిందట షేక్‌పేట డైమండ్ హిల్స్‌కు చెందిన ఖలీముల్లా ఖలీల్ అహ్మద్‌తో వివాహం జరిగింది. పెండ్లయినప్పటి నుంచి భార్యకు పోర్న్ వీడియోలు చూపిస్తూ అసహజ శృంగారానికి ఒత్తిడి చేయడంతోపాటు అత్తామామలు, ఆడపడుచులు, మరిది ఆమెను వేధిస్తున్నారు. భార్యాభర్తలు సన్నిహితంగా ఉన్న ఫొటోలు, వీడియోలు ఇటీవల ఖలీల్ అహ్మద్ బావ ఫోన్‌లో కనిపించడంతో షాక్‌కు గురైన బాధిత యువతి ఇదేంటని ప్రశ్నించింది. దీంతో బెడ్‌రూమ్‌లో రహస్య కెమెరాలు పెట్టామని, ఈ వీడియోలు సోషల్ మీడియాలో పెడ్తామంటూ అతడు హెచ్చరించాడు. ఈ విషయాన్ని భర్తకు చెప్పినా పట్టించుకోలేదు. పైగా పెండ్లి సమయంలో పుట్టింటి వారు పెట్టిన బంగారు ఆభరణాలను అత్తింటి వారు లాక్కుకొని అదనపు కట్నం తేవాలని వేధిస్తున్నారు. దీంతో పెండ్లయిన రెండు నెలలకే పుట్టింటికి వెళ్లిపోయింది. కాగా, ఇటీవల భర్త ఖలీల్ అహ్మద్ నుంచి విడాకుల నోటీస్ రావడంతో తనకు జరిగిన అఘాయిత్యాలపై బాధితురాలు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. భర్తతోపాటు అతడి కుటుంబసభ్యులపై 498(ఏ), 354(సి), 354(ఏ), 506 ఐపీసీతోపాటు వరకట్న వ్యతిరేక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

యువతిని వేధిస్తున్న వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్, డిసెంబర్ 6: ఫొటోలు బయటపెడుతానంటూ ఓ యువతిని వేధిస్తున్న వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. యూసుఫ్‌గూడలో నివాసం ఉంటున్న యువతి(22) గతంలో అమీర్‌బిన్ సిద్ధిఖీ అనే యువకుడితో సన్నిహితంగా ఉండేది. అయితే అతడి ప్రవర్తన నచ్చకపోవడంతో యువతి కొన్ని నెలలుగా అతడిని దూరం పెడుతున్నది. దీంతో కొన్నిరోజుల నుంచి తరచూ ఇంటికి వచ్చి న్యూసెన్స్‌కు పాల్పడుతుండటంతో పాటు అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. తనతో సన్నిహితంగా ఉండకపోతే నీ ఫొటోలు సోషల్ మీడియాలో పెడ్తానంటూ బెదిరింపులకు ఆమె కుటుంబసభ్యులపై కూడా దాడికి దిగుతున్నాడు. దీంతో బాధిత యువతి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, బీఎన్ఎస్ 74,79, 78(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నల్లమందు విక్రయం.. రాజస్థాన్‌వాసి అరెస్ట్

సిటీబ్యూరో, డిసెంబర్ 6(నమస్తే తెలంగాణ): రాజస్థాన్ నుంచి నల్లమందు (ఓపీయం) తెచ్చి నగరంలో విక్రయిస్తున్న ఓ వ్యక్తిని మహేశ్వరం ఎస్‌ఓటీ, ఉప్పల్ పోలీసులతో కలిసి అరెస్ట్ చేశారు. ఎస్ ఓటీ డీసీపీ మురళీధర్ కథనం ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన బాదర్ రామ్ అలియాస్ బహుదూర్ గుర్జార్ 2014లో హైదరాబాద్‌కు వచ్చి టైలర్‌గా పనిచేశాడు. వచ్చే సంపాదన సరిపోకపోవడంతో రెండు నెలల కిందట తన స్వగ్రామానికి వెళ్లాడు. అయితే హైదరాబాద్‌లో డ్రగ్స్ గిరాకీ ఉందని గుర్తించి, రాజస్థాన్‌లో లక్ష్మణ్ మాలిక్ అనే వ్యక్తి వద్ద ఒక కిలో నల్లమందు రూ.50 వేలకు కొనుగోలు చేసుకొని హైదరాబాద్‌కు వచ్చాడు. హైదరాబాద్‌లో 10 గ్రాములు రూ.400 విక్రయించేందుకు ప్లాన్ చేశాడు. విశ్వసనీ సమాచారంతో మహేశ్వరం ఎస్‌ఓటీ బృందం ఉప్పల్ గణేశ్‌నగర్‌లో నిందితుడు నివసిస్తున్న ఇంటిపై ఉప్పల్ పోలీసులతో కలిసి దాడి చేశారు. నిందితుడి వద్ద రూ.5.10 లక్షల విలువైన కిలో ఓపియం, హోండా యాక్టివా, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
O. S. No. 1122 of 2021

Between :
ICICI Bank Limited ...Plaintiff
AND
K. Rajesh Babu ...Defendant

To,
K. Rajesh Babu,
S/o. K. Venkatesulu
Aged : Major, Occ : Business
Plot No. 114B, Near Ayappa Temple, Boduppal,
Hyderabad- 39.

Please take Notice that the above O. S. No. 1122 of 2021 is stand posted to 26.12.2024 at 10:30 AM for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above.
If you fail to appear, then the matter will be heard in your absence.

(By The Order of The Court)
B. Praveen Kumar
Advocate
Hyderabad Ph. No : 9618131713

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-326609

GOLD FINANCE

★SLNS Jewellary Work: అన్ని బ్యాంకులు మరియు Pvt. Finance కంపెనీలలోని మీ Gold విడిపించి, ప్రస్తుత మార్కెట్ ధరకు కొనబడును. Ph: 6309617426. NT-339397

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326601

CHITS & DEPOSITS

★కపిల్ చిట్స్ (Since 45 years)లో 5 లక్షలు, 10, 25, 50 లక్షలు & 1 Crore చిట్స్ కలవు. 10 Months & 20 Months కమిట్‌మెంట్. ఫోన్: 8464919899. NT-326882

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-326901

మహాదేవ టూర్స్

★మహాదేవ టూర్స్: కాశీయాత్ర-17/02, 02/03, ముక్తినాథ్-14/03, చార్‌ధామ్-04/05. సంప్రదించండి @ 9676637578. NT-326611

PLOT FOR SALE

★కేవలం 2 లక్షలు 121 గజాల ప్లాట్. డౌన్ పేమెంట్ 51 వేలు, EMI 6 వేలు 25 నెలలు. మహోగని మరియు అంజీరా మొక్కలతో @ నారాయణఖేడ్. 9182841420. NT-326810

LAND FOR SALE

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 9949165733. NT-335192

FLAT FOR SALE

★Premium Residential Flats Ready @ Somajiguda 3 BHK, 2200 Sft., 95 yards UDS, E/F, Gym, Children Play, 2 Car Parks, 2 Minutes Metro & MMTS Trains. Ph: 7411588999. NT-326902

TRAINING

★ఫొటోషాప్ ఉపయోగించి ఆల్బం డిజైన్ చేయడం నేర్చుకోండి. మీ ఇంటివద్దనే ఉంటూ నెలకు 50 వేల నుండి లక్ష వరకు సంపాదించే వెడ్డింగ్ ఆల్బం డిజైనింగ్‌ను ఉపాధిగా చేసుకోండి. Ph: +91 7382075928. NT-339338

WANTED

★అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + ఫుడ్ + వసతి. స్టేషన్ నుండి లేదా గ్రామ సర్పంచ్ నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J.Murthy, 9849079995, 7386173670. NT-339207

★హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు "BLUE DART" కొరియర్ సంస్థకు ''డెలివరీ బాయ్స్'' కావలెను. Own వెహికల్ + Driving Licence must. Contact: 7287866961. NT-339206

★డ్రైవర్స్ హెవీ లైసెన్స్ 3 నుండి 5 సం।। అనుభవం: మల్లాపూర్, నాచారం ఏరియాలో పని చేయుటకు Cont: 8019535482 / 9963721414. NT-338973

CHANGE OF NAME

★I, HEMALATHA, W/o. Jogu Sudhakar (Before Marriage), R/o. H.No. 56-38, Vajpayee Nagar, Chinthal, Quthbullapur, Medchal-Malkajgiri Dist., T.G-500 037, have Changed My Name as JOGU RAMADEVI, W/o. Jogu Sudhakar (After Marriage). NT-333094

★I, SYED SANAAH ZAHEER, W/o. Syed Zaheer Ahmed, LIG-36, Dream Avenue, 120 Feet Road, Gaganpahad Village, Rajendranagar Mandal, Rangareddy District, Telangana-500 052, have Changed My Name from SANAAH MUSHTAQ AHMED SHAIKH (Old Name) to SYED SANAAH ZAHEER (New Name) in My Husband's Passport and other Documents. Shall henceforth be known as SYED SANAAH ZAHEER for all practical purposes. NT-99216

★I, J.TEJASWI, D/o. J.Srinivas, R/o. H.No. 1-5-857, Flat No. 307, Sri Sai Maruthi Enclave, Old Maruthi Nagar, Kothapet, Dilsukh Nagar, Hyderabad-500 060, T.S., have Changed My Name from J.TEJASWI to JANUMPALLY TEJASWEI for all purposes. NT-326612

LOST

★I, KURAKU SIVA PRASAD, S/o. Late K.Venkateswarlu, Aged 62 years, R/o. Flat No. 301, Sathya Homes, Opp: Asha Hospital, Prashanth Nagar Colony, Kapra, Hyd-62, T.G. have Lost My Original Documents Sale Deed No.